**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11-12-2016.**

# <u>గంజాయి తరలిస్తున్న ఐదుగురు నిందితులు అరెస్టు</u>

## 10 లక్షల విలువగల 305 కిలోల గంజాయి మరియు రెండు కార్లు స్వాధీనం

ది.10.12.2016న నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్.గారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు నగర డి.సి.పి. లా అండ్ ఆర్డర్-2 శ్రీ పాలరాజు ఐ.పి.యస్.గారి పర్యవేక్షణలో ఎ.సి.పి నార్త్ శ్రీ కె.శ్రావణిగారు, సత్యనారాయణపురం ఇన్స్పెక్టర్ యమ్.సత్యనారాయణ గారు, టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి శ్రీ ఎ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ గారు మరియు పోలీసులు సిబ్బంది సహాయంతో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ నగర్ కాలనీ సమీపంలో అనుమానస్పదంగా ఉన్న రెండు కార్లను తనిఖీ చేయగా అందులో సుమారు 305 కిలోల గంజాయి బస్తాలు ఉండటం గమనించి, అందులోని ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి ఈ రోజు అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.... నిందితులు విజయవాడకు చెందిన మల్లిశెట్టి రవికిరణ్ (36) గతంలో చేపల చెరువులు నిర్వహించే వాడు ఈ క్రమంలో విశాఖపట్నంకు చెందిన వ్యక్తులు పరిచయం అయ్యి వారందరూ కలిసి జల్సాలకు అలవాటు పడ్డారు. ఈ క్రమంలోనే 2012లో వారందరూ కలిసి రాత్రి సమయంలో నడుచుకుంటూ వెళ్ళుతున్న మహిళను బెదిరించి బంగారం లాక్కోన్న కేసులో అరెస్టు అయ్యి జైలుకు వెళ్ళినాడు. ఈ క్రమంలోనే జైలులో గంజాయి కేసులో అరెస్టు అయిన వ్యక్తులు పరిచయం అయ్యారు. ఈ క్రమంలో ఎక్కువ డబ్బుల కోసం ఆశ పడి వారితో కలిసి విశాఖపట్నంలోని పాడేరు గ్రామంలో నుండి గంజాయిని కొనుక్కోవడం వాటిని తీసుకుని విజయవాడ మీదుగా ఇతర జిల్లాలకు సరఫరా చేయడం ప్రారంభించాడు. ఈ విధంగా ది.09.12.2016న తనకు తెలిసిన కారు డ్రైవర్లయిన షేక్ డేవిడ్ ఇబ్రహిం (23), మరియు మల్లేశ్వర రావు (26) లతో మాట్లాడి మీకు ఎక్కువ డబ్బులు ఇస్తాను అని చెప్పి వారిని తీసుకుని విశాఖపట్నం తీసుకువెళ్ళాడు. అక్కడ వీరి కార్లలో విశాఖకు చెందిన నందేపు మహేష్(22) మరియు నానాజి (27) ల సహాయంతో గంజాయిని కొనుగోలు చేశారు.

ఈ క్రమంలో రవి మహేష్ మరియు నానాజిలకు ఇంక కొంత నగదును ఇవ్వాల్సి ఉండగా వారు కూడా రవితో పాటు విజయవాడ మీదుగా సరుకు తరలించే ప్రయత్నం చేయు సమయంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్.గారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు నగర డి.సి.పి. లా అండ్ ఆర్డర్-2 శ్రీ పాలరాజు ఐ.పి.యస్.గారి పర్యవేక్షణలో ఎ.సి.పి నార్త్ శ్రీ కె.శ్రావణిగారు, సత్యనారాయణపురం ఇన్స్పెక్టర్ యమ్.సత్యనారాయణ గారు, టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి శ్రీ ఎ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ గారు మరియు పోలీసులు సిబ్బంది సహాయంతో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ నగర్ కాలనీ సమీపంలో అనుమానస్పదంగా ఉన్న రెండు కార్లను మరియు అందులో ఉన్న సుమారు పది లక్షల విలువైన 305 కిలోల గంజాయిని మరియు వాటిని తరలించే రెండు కార్లను స్వాధీనం చేసుకుని నిందితులైన ఐదుగురిని అరెస్టు చేయడం జరిగింది.

---xx---